**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

**Cell: 9247819181**
**8309605189**



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల ఆదివారం 19 జనవరి 2025 పేజీలు : 6 వెల : 2.00


# రేషన్ కార్డులపై గుడ్ న్యూస్..

## లిస్ట్‌లో పేరు లేనివాళ్లు మళ్లీ అప్లై చేసుకోవచ్చు




కొత్త రేషన్ కార్డుల జారీపై నెలకొన్న గందరగోళంపై తెలంగాణ ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. ఈ మేరకు రేషన్ కార్డుల జారీపై సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరణ ఇచ్చారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు ఇస్తామని.. లిస్ట్‌లో పేరు లేకపోతే ఆందోళన చెందొద్దని సూచించారు. గ్రామ సభల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని.. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని మంత్రి స్పష్టం చేశారు. కులగణన ఆధారంగా రేషన్ కార్డుల జారీ ప్రక్రియ చేస్తున్నామని తెలిపారు. అలాగే.. ఇప్పటికే ఉన్న పాత రేషన్ కార్డులు తీయడం ఉండదని క్లారిటీ ఇచ్చారు. పాత రేషన్ కార్డుల్లో కొత్త సభ్యుల పేర్లను చేరుస్తామని చెప్పారు.రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్ ?కార్డుల జారీ ప్రక్రియపై గందరగోళం నెలకొంది. కులగణన సర్వేలో ఉన్న వివరాలను ప్రాతిపదికగా తీసుకుని కొత్త రేషన్?కార్డులకు అర్హులను ఎంపిక చేయడం, ఎలాంటి క్రాస్?చెక్ ?చేయకుండా గ్రామ పంచాయతీల్లో ముసాయిదా లిస్టులను ప్రదర్శించడంపై విమర్శలు వస్తున్నాయి. ఈ లిస్టుల్లో తమ పేర్లు లేకపోవడంతో ఆయాచోట్ల అర్హులు ఆందోళనకు దిగారు. పలుచోట్ల ఇప్పటికే కార్డులు ఉన్నోళ్ల పేర్లు మళ్లీ జాబితాల్లో దర్శనమిచ్చాయి. అర్హత లేని ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబ సభ్యుల పేర్లు, వ్యాపారులు, సంపన్నులు, 7 ఎకరాలకు పైగా భూమి ఉన్న వారి పేర్లు కూడా లిస్టుల్లో కనిపించాయి. అన్ని అర్హతలు ఉండి కూడా రేషన్?కార్డు లేని వారి పేర్లు జాబితాల్లో లేకపోవడంతో ఏం చేయాలో తెలియని జనం.. ఎంపీడీఓలు, పంచాయతీ సెక్రటరీల వద్దకు క్యూ కట్టారు. కొన్నిచోట్ల అధికారులను నిలదీయడమేగాక, సర్వేను అడ్డుకుంటామని హెచ్చరించారు. కొన్ని గ్రామాల్లో రేషన్? కార్డులు లేనోళ్లు వందకుపైగా ఉంటే, గ్రామ పంచాయతీల్లో పెట్టిన లిస్టుల్లో 50 మంది కూడా లేరు. అందులో ఇప్పటికే రేషన్ కార్డులు ఉన్నోళ్ల పేర్లు ఉండడంతో జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న తమ పేర్లు కాకుండా అసలు ఊళ్లోనే లేని కుటుంబాలు, పక్క జిల్లాల్లో, వివిధ రాష్ట్రాల్లో నివాసముండే వారి పేర్లు ఎలా వచ్చాయని ప్రశ్నిస్తున్నారు. ఈ క్రమంలోనే రేషన్ కార్డుల జారీపై ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది.


# తెలంగాణలో కొత్త బస్టాండ్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

తెలంగాణలో పలు కొత్త బస్ డిపోలు, బస్ స్టేషన్ల నిర్మాణం, బస్ స్టేషన్ల విస్తరణకు తెలంగాణ ఆర్టీసీ బోర్డు అనుమతి ఇచ్చింది.హైదరాబాద్ బస్ భవన్‌లో శనివారం ఆర్టీసీ బోర్డు సమావేశమైంది. కొత్త డిపోలు, బస్ స్టేషన్‌లకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి పొన్నం మాట్లాడుతూ.. రాష్ట్రంలో కొత్త డిపోల ఏర్పాటుతో పాటు ప్రస్తుతమున్న 97 డిపోలుబస్ స్టేషన్ల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీ బస్సుల్లో రద్దీ పెరిగిందని.. అందుకు అనుగుణంగా కొత్త బస్ స్టేషన్ల నిర్మాణంతో పాటు ఉన్నవాటిని విస్తరిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలకు రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఒకవైపు కొత్త బస్సులను కొనుగోలు చేస్తూనే.. మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టామని పేర్కొన్నారు. బోర్డు అనుమతి లభించిన నూతన డిపోలు, బస్ స్టేషన్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. పెద్దపల్లిలో కొత్త బస్ డిపో కోసం నిర్మాణం కోసం రూ.11.70 కోట్లు కేటాయింపు, ఏటూరునాగారంలో కొత్త బస్ డిపో నిర్మాణం కోసం రూ.6.28 కోట్లు కేటాయింపు,ములుగు లో కొత్త బస్ స్టేషన్ నిర్మాణం కోసం రూ.5.11 కోట్లు కేటాయింపు,హుజూర్‌నగర్‌లో కొత్త బస్ స్టేషన్ కోసం రూ.3.75 కోట్లు కేటాయింపు,మధిరలో ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం కోసం రూ.10.00 కోట్లు కేటాయింపు,మంగపేటలో కొత్త బస్ స్టేషన్ నిర్మాణానికి రూ.51.00 లక్షలు కేటాయింపు,మంథని బస్ స్టేషన్ విస్తరణ కోసం రూ.95.00 లక్షలు కేటాయింపు,కోదాడ వద్ద ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం కోసం రూ.17.95 కోట్లు కేటాయింపు,కాళేశ్వరంలో ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం కోసం రాబోయే "సరస్వతి పుష్కరాల" దృష్ట్యా ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణానికి రూ.3.95 కోట్లు కేటాయిస్తూ ఆర్టీసీ బోర్డు అనుమతులు ఇచ్చింది.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA



# బ్యాంక్ లో పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య

## బంధువుల ఆందోళన




అదిలాబాద్ జిల్లాలో దారుణం జరిగింది. బ్యాంక్ అధికారులు వేధిస్తున్నారంటూ పురుగుల మందు తాగి ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. అసలేం జరిగిందంటే.. ఆదిలాబాద్ టౌన్ లోని ఐసిఐసిఐ బ్యాంక్ లో బేల మండలం రేణి గూడకు చెందిన రైతు జాదవ్ దేవరావు రూ.3.50 లక్షల లోన్ తీసుకున్నాడు. బ్యాంక్ సిబ్బంది ఫోన్లు చేసి వేధిస్తున్నారని జాదవ్ దేవ్ రావు ఆరోపించారు. ఇవాళ బ్యాంక్ కు వచ్చిన జాదవ్ దేవ్ రావు బ్యాంక్ లోపలే పురుగుల మందు తాగాడు. హుటాహుటిన వెంటన్ రిమ్స్ ఆస్పత్రికి తరలించగా జాదవ్ దేవ్ రావు మృతి చెందాడు. జాదవ్ దేవ్ రావు మృతితో అతని కుటుంబ సభ్యులు బ్యాంక్ ముందు ఆందోళనకు దిగారు. తీసుకున్న అప్పు చెల్లించడం లేదని దేవరావును బ్యాంక్ అధికారులు పిలిచారని కుటుంబ సభ్యులు అంటున్నారు. అధికారులు వేధింపులకు పాల్పడడంతో అఘాయిత్యానికి పాల్పడ్డాడని ఆరోపిస్తూ నిరసనకు దిగారు. బ్యాంక్ అధికారులపై చర్యలు తీసుకుని.. రైతు కుటుంబానికి ఆదుకోవాలన్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# స్వర్ణగిరీశున్ని దర్శించుకున్న శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి



**-స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు...**
**-వైకుంఠ ఏకాదశి సందర్భంగా 9వ రోజు ప్రత్యేక పూజలు...**
**-జల నారాయణుడికి చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా ప్రత్యేక నక్షత్ర హారతి...**
**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి 18(మన వార్త)**

యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగే వైకుంఠ ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా శనివారం 9వ రోజు స్వామివారి ఉత్తర ద్వార దర్శనంలో ఆలయానికి శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి శ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారి ఆలయంలో జరిగే తిరువీధి ఉత్సవంలో పాల్గొన్న అనంతరం సహస్ర దీపా అలంకరణ సేవలో పాల్గొన్నారు. శనివారం 9వ రోజును పురస్కరించుకొని జల నారాయణ స్వామికి ప్రత్యేక నక్షత్ర హారతి కార్యక్రమంలో శ్రీ చిన్న జీయర్ స్వామి వారి చేతులమీదుగా నిర్వహించడం జరిగింది. అనంతరం భక్తులకు అనేక మంగళ శాసనములతో పాటుగా ప్రవచనాలను అందజేశారు. ముక్కోటి ఏకాదశి ఉత్సవాల్లో శ్రీ స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి వారిని మై హెూమ్ రామేశ్వరరావు ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# లబ్ధిదారుల ఎంపికలో గ్రామ సభ నిర్ణయమే ఫైనల్ మంత్రి సీతక్క




ప్రతి ఒక్కరికీ ఇందిరా ఆత్మీయ భరోసా అందిస్తామని.. గ్రామసభ వేదికగానే అర్హుల గుర్తింపు, లబ్ధిదారుల ఎంపిక జరగాలని మంత్రి సీతక్క అన్నారు.అక్కడ తీసుకున్న నిర్ణయమే ఫైనల్ అని.. దీనిపై అనవసర రాజకీయాలు తగదన్నారు. కూలీ భరోసాను విఫలం చేసే కుట్రకు కొన్ని శక్తులు ప్రయత్ని స్తున్నాయని.. గ్రామ సభల్లో కవ్వింపు చర్యల కు పాల్పడే అవకాశాలున్నాయని తెలిపారు. కూలీలు,అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎర్రమంజిల్ లోని మిషన్ భగీరథ ఆఫీసులో పంచాయతీ రాజ్ శాఖ అధి కారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీతక్క మాట్లాడారు. 'గణతంత్ర దినోత్సవం నుంచి ప్రతిష్టాత్మక పథకాలను ప్రభుత్వం ప్రా రంభించబోతోంది. సొంత భూమిలేని ఉపాధి హామీ కూలీలకు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక చేయుత అందించబోతున్నం.దేశంలో ఏ రా ష్ట్రంలో ఇలాంటి స్కీం లేదు. కూలీల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా నగదు బదిలీ చేస్తున్నం. చిన్న పొరపాటు జరిగినా పేదలకు నష్టం వాటి ల్లుతోంది. అందుకే జిల్లా గ్రామీణాభివృద్ధి అధి కారులు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలి. చారిత్రాత్మక ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను విజయవంతం చేయాలి. శాంతియుత వాతా వరణంలో గ్రామ సభలు జరిగేలా చర్యలు తీ సుకోవాలి' అని సూచించారు.

# పల్లె ప్రాంతాలేను కార్పొరేషన్ లో కలపొద్దు




**-చిట్టి రామవరం తండ గోత్రియ నాయక్...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 18 ( మన వార్త ప్రతినిధి )** సుజాతనగర్ మండలంలోని ఏడు గ్రామ పంచాయతీలను కొత్తగూడెం కార్పొరేషన్ లో కలపొద్దని జరుగుతున్నటువంటి జీపు జాతాలో పాల్గొని వాళ్ళ సంపూర్ణ మద్దతు తెలియజేసినటువంటి చిట్టి రామవరం తండా మాజీ కౌన్సిలర్ గోత్రియ నాయక్ ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో కలిపి మా చిట్టి రామవరం తండాను గత 29 సంవత్సరాలుగా పడుతున్న బాధలను ఆయన వివరించారు మొట్టమొదటిది గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దయిద్ది రెండోది గ్రామంలో చిన్న సన్నకారురైతులురావలసినటువంటి సబ్సిడీ రుణాలు గాని సహకార సంఘం ద్వారా వచ్చే సబ్సిడీలు గాని రైతు ఉపాధి హామీ పథకం ద్వారా వచ్చే సబ్సిడీలు రద్దయితాయి ఎందుకంటే మేము 170 యాక్ట్ లో ఉండి మా గ్రామాన్ని మున్సిపాలిటీలో కలపటం వల్ల మేము పడుతున్నటువంటి బాధలు అంతేకాదు ఇంటి పన్నులు గాని చెత్త పన్నులు గాని నీటి పన్నులు గాని విపరీతంగా పెరుగుతాయి. మేము కట్టలేక నానా ఇబ్బందులు పడతా ఉన్నా కాబట్టి సుజాత నగరంలో ఏడు గ్రామ పంచాయతీ ప్రజలందరూ కూడా దీని గమనించి ఈనెల 20వ తారీకు జరిగే కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని మీరందరూ పాల్గొని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఏడు గ్రామ పంచాయతీల కార్పొరేషన్ వ్యతిరేక పోరాట కో కన్వీనర్ వీర్ల రమేష్.పూర్ణ.బాణోత్ శ్రీనివాస్. నర్రా శివరామకృష్ణ కోరుబొయిన నాగేశ్వరావు చింతల శ్రీను గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు కున్సోత్ షణ్ముఖ కాత్రాల తిరుపతిరావు బచ్చలకూర శ్రీనివాస్.సట్టు తిరుపాలు లిక్కి నాగరాజు పగడాల లక్ష్మణ్ పగడాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకుందాం




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 18 ( మన వార్త ప్రతినిధి )** కొత్తగూడెం కార్పోరేషన్ లో సుజాతనగర్ మండలంలోని 7 గ్రామ పంచాయతీలను కలపడాన్ని వ్యతిరేకిస్తూ రౌండ్ టేబుల్ సమావేశం. పాల్గొన్న గిరిజన, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు. కలెక్టరేట్ ముట్టడికి సంపూర్ణ మద్దతు. కొత్తగూడెం కార్పోరేషన్ లో సుజాతనగర్ మండలంలోని 7 గ్రామ పంచాయతీలను కలపవద్దని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్,సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు లావుడ్యా సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి లావుడ్యా ప్రసాద్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం నాడు సుజాత నగర్ చింతలపూడి సత్యం భవన్ లో రౌండ్ టేబుల్ సమావేశం గండమాల భాస్కర్ అధ్యక్షతన నిర్వహించారు,ఈ సమావేశంలో సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు లావుడ్యా సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి లావుడ్యా ప్రసాద్, రైతు సంఘం మండల కమిటీ సభ్యులు కోండె క్రిష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు సోలం నాగరత్నమ్మ,గండమాల భాస్కర్, ఉపాధి మేట్లు పాల్గొని మాట్లాడుతూ సుజాత నగర్ మండలం లోని 7 గ్రామ పంచాయతీల లో ఉన్న ప్రజలకు ఎటువంటి సమాచారం తెలపకుండా ఏకపక్షంగా కొత్తగూడెం కార్పోరేషన్ లో కలిపారని విమర్శించారు, గ్రామీణ ప్రజల ప్రదాన జీవనాధారమైన వ్యవసాయం దెబ్బతింటుందని అన్నారు, వ్యవసాయ భూములు కారుచౌకగా పారిశ్రామిక వేత్తలకు కట్టబెడతారని లగచర్ల రైతుల వలె ఉద్యమించాలని పిలుపునిచ్చారు, ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయడం వల్ల వేల సంఖ్యలో వ్యవసాయ కార్మికులకు, రైతులకు తీవ్రమైన నష్టం జరుగుతుందని అన్నారు, జనవరి 20 వ తేదీన కార్పోరేషన్ వ్యతిరేక పోరాట కమిటీ నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ కార్యాలయ ముట్టడికి సంపూర్ణ మద్దతు తెలిపారు, గ్రామీణ ఉపాధిహామీ కార్మికులు, రైతులు, ప్రజలందరూ కలెక్టర్ కార్యాలయానికి తరలి రావాలని కోరారు, ప్రభుత్వం వెంటనే స్పందించి సుజాతనగర్ మండలాన్ని కార్పోరేషన్ నుంచి మినహాయించాలని వారు డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో గండమాల భాస్కర్,సోలంనాగరత్నమ్మ,భూక్యా హత్తిరాం, ఉపాధి మేట్లు తిరుపతమ్మ, కళావతి, సిద్దెల రాములు,శ్రీను,రఘు, గణేష్, తదితరులు పాల్గొన్నారు.


## గండీడ్ మండల టీఎస్ యుటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ డైరీ

# ఆవిష్కరించిన మండల విద్యాధికారి ఆర్. జనార్ధన్




**గండీడ్. జనవరి 18. మన వార్త ప్రతినిధి :** గండీడ్ మండల పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల గండీడ్ లో మండల విద్యాధికారి ఆర్.జనార్ధన్ శనివారం నూతన సంవత్సర క్యాలెండర్-2025 మరియు డైరీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం టి.ఎస్.యు. టి.ఎఫ్ గండీడ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గంట శ్రీనివాస్ మరియు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య ఉపాధ్యక్షులు శ్రీనివాస్ సార్ మరియు సుజాత మేడం కోశాధికారి ఏ.గోవింద్ సార్ సీనియర్ ఉపాధ్యాయులు ఎల్. ఎఫ్.ఎల్. హెడ్మాస్టర్ సేవియా నాయక్ సార్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కృష్ణవేణి పవర్ మేడం, తిరుపతమ్మ మేడం ప్రశాంత్ కుమార్ సార్ మల్లికార్జున్ సార్ మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కొండెక్కుతున్న ఉల్లిగడ్డ..?



**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 18 / మన వార్త** తెలుగు దిన పత్రిక జిల్లా ప్రతినిధిఖరీఫ్ , రబీ సీజన్లలో ఉల్లి సాధారణ సాగు విస్తీర్ణం 87 వేల 500 ఎకరాలు కాగా ఏటా సరాసరిన 5.25 లక్షల టన్నుల దిగుబడులు వస్తున్నాయి. ఈ ఏడాది ఖరీఫ్ ఆరంభంలో వర్షాభావ పరిస్థితులు నెలకొనటంతో సాగు విస్తీర్ణం గణనీయంగా పడిపోయింది. ఇప్పటి వరకు కేవలం 20 వేల 400 ఎకరాల్లోనే ఉల్లిని సాగు చేశారు. అక్టోబర్ నెలలో మార్కెట్లో గుట్టలు గుట్టలుగా కనిపించిన ఉల్లి , ఇప్పుడు భారీగా తగ్గిపోయాయి. దీంతో ఈ మధ్యకాలంలో ఉల్లి రేటు విపరీతంగా పెరిగిపోయాయి మూడు నెలల ముందు 20 రూపాయలు ఉన్న ధర ఇప్పుడు పలుచోట్ల 50 నుండి 60 రూపాయలకు అమ్ముతున్నారు. ముందు ముందు ఈ రేట్లు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు అంటున్నారు. ఇక ఏపీ తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన కర్ణాటకలో ఇప్పటికే కిలో 100 రూపా యలకు అమ్ముతున్నారు. తల్లి లాంటి ఉల్లిగడ్డ ధరలపై ప్రభుత్వాలు ముందుగానే దృష్టి పెట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# భగవంతుని సేవలో తరించాలి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్. జనవరి .18. (మన వార్తా ప్రతినిధి ) :** భగవంతుని సేవలో తరించాలి అని నూతనంగా ఎంపికైన మన్యం కొండ దేవస్థానం పాలకమండలి సభ్యులతో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గం లోని మన్యం కొండ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి పాలకమండలి నూతన సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుని సేవ లభించడం ఇది పూర్వ జన్మ సుకృతం అని, భగవంతునికి చేరువగా చేరి సేవ చేసుకొనే అవకాశం చాలా అరుదుగా మాత్రమే లభిస్తుందన్నారు. మన్యం కొండ దేవస్థానాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేసుకుందామని, ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని రకాల వసతులు కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఈ దేవాలయ విశిష్టత తెలుసునని, అందుకే దేవాలయ అభివృద్ధికై ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. భక్తులకు అధునాతన సౌకర్యాలు ఏమి కావాలో వాటిని గుర్తించి అందించే దిశగా ముందుకు సాగుతున్నామని ఆయన స్పష్టం చేశారు. మన్యం కొండ జాతరకు వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని, కాబట్టి భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా సౌకర్యాలు కల్పించాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మన్యం కొండ దేవస్థానం వారి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అంతకుముందు పూర్ణకుంభంతో ఎమ్మెల్యే కి ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక నిర్వహించారు, వేదపండితులు ఎమ్మెల్యే కి వేద ఆశీర్వాదం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ అలహరి మధుసూదన్ చారి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ , మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి , వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లు అనిల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్, మరియు మన్యం కొండ దేవస్థానం పాలకమండలి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 5, 6 తేదీల్లో పాల్వంచ పట్టణంలో జరిగే ఎస్ఎఫ్ఐ 4వ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి



**-సి హెచ్ రామ్ చరణ్ , ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 18 ( మన వార్త ప్రతినిధి )** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 4వ మహాసభలు పాల్వంచ పట్టణ కేంద్రంలో ఫిబ్రవరి 5, 6 తేదీల్లో జరుగుతున్న నేపథ్యంలో స్థానిక జూలూరుపాడు మండలంలోని ప్రభుత్వ హైస్కూల్లో 4వ జిల్లా మహాసభల కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్ మాట్లాడుతూ జిల్లాలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటాలు ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తున్నదనీ, పెండింగ్ స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదల కోసం కోసం, మెస్ కాస్మోటిక్స్ చార్జీల పెంపు కోసం, ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని, జిల్లాలో కాకతీయ యూనివర్సిటీ అనుబంధ ఇంజనీరింగ్ కళాశాలను ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ గా అప్ గ్రేడ్ చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో ఫీజులు నియంత్రించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహించామన్నారు. జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవీలు, గురుకులాలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ మరియు ప్రభుత్వ హైస్కూల్లో ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసామన్నారు. ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగానే మెస్, కాస్మోటిక్స్ చార్జీలు పెరిగాయన్నారు. దేశ సమైక్యత, సమగ్రతలను కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తోందనీ, విద్యార్థులను బోర్డు,ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు పదవ తరగతి టాలెంట్ టెస్ట్, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోడల్ ఎంసెట్ పరీక్షలు అత్యున్నత ప్రమాణాలతో మోడల్ పరీక్షలు నిర్వహిస్తున్నామనీ, విద్యార్థులలో దేశభక్తి భావాలు పెంపొందించడానికి జాతీయ నాయకుల జయంతులు, వర్ధంతులు, సమాజం పట్ల అవగాహన కల్పించేందుకు పలు అంశాలపై సెమినార్లు, చర్చాగోష్ఠులు, వ్యాసరచన, ఉపన్యాస పోటీలునిర్వహించినట్లు తెలిపారు. అనేక మంది విద్యార్థి అమరవీరులు ప్రాణ త్యాగం చేసిన త్యాగాల గడ్డపై 4వ మహాసభలు నిర్వహించడం చారిత్రాత్మకం అన్నారు. జిల్లా మహాసభలకు జిల్లాలోని 23 మండలాల నుంచి 250 మంది ప్రతినిధులు హాజరు కానున్నట్లుతెలిపారు,భవిష్యత్తులో జిల్లా విద్యారంగ అభివృద్ధికి అనేక అంశాలపై సమగ్రంగా చర్చించి పలు తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. మహాసభల జయప్రదంకై విద్యారంగ శ్రేయోభిలాషులు, మేధావులు, ఉపాధ్యాయులు,అభ్యుదయవాదులు, విద్యార్థులు తమ విలువైన సూచనలు, సలహాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు పి.పవన్, హైస్కూల్ నాయకులు సాయి, కిరణ్, చరణ్, హర్ష, నందిని, అఖిల తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డులు ఇండ్ల సర్వే నేపథ్యంలో సోమవారం ప్రజావాణి రద్దు



**-నెడొక ప్రకటనలో తెలిపిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 18 / మన వార్త తెలుగు దినపత్రిక జిల్లా ప్రతినిధి**

రైతు భరోసా , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా , కొత్త రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఇండ్ల సర్వే జరుగుతున్న నేపథ్యంలో సోమవారం ( 20.01.2025) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు..జిల్లాలో నాలుగు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు కోసం సర్వే నిర్వహిస్తున్న సందర్భంగా తేది. 20.01.2025 సోమవారం నిర్వహించే ప్రజావాణి ని రద్దు చేయడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు నేడు ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించగలని , సర్వే కోసం వస్తున్న అధికారులకు అందుబాటులో ఉండడం కోసం ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందన్నారు.

# దీవీస్ లాబొరేటరీ ఆద్వర్యంలో 10 వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత




**-హాజరైన జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఎంఈఓలు...**

**-యాదాద్రి భువనగిరి జిల్లాలో 188 ప్రభుత్వ పాఠశాలలు.. 5944 మంది పదవ తరగతి విద్యార్థులు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 18 / మన వార్త తెలుగు దినపత్రిక జిల్లా ప్రతినిధి**

యాదాద్రి-భువనగిరి జిల్లాలోని 188 పాఠశాలల్లో 10వ తరగతి విద్యను అభ్యసిస్తున్న 5944 మంది విద్యార్థిని , విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ వారి తరుపున ఉచిత స్టడీ మెటీరియల్ (హింది , తెలుగు , ఇంగ్లీషు) కరదీపికలను సంబంధిత ఉపాధ్యాయులచే తయారు చేసి , "దీవీస్" లాబోరేటరీ, చౌటుప్పల్ వారి ఆర్థిక సౌజన్యంతో ముద్రించడం జరిగింది. ఈ కరదీపికలను కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ హన్మంతరావు మరియు జిల్లా విద్యాశాఖాధికారి , సత్యనారాయణ విద్యార్థులకు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ధానాలకన్నా విద్యాధానం గొప్పది అని , రానున్న 10వ తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకొని సమయం తక్కువగా ఉన్నందున కష్టపడి చదివి మంచి మార్కులు పొందాలని సూచించారు. మరియు గతంలో కూడా దీవిస్ లాబొరేటరీ వారు మన పాఠశాలలకు వాటర్ ప్లాంట్స్ , సైన్స్ మెటీరియల్ , స్టడీ మెటీరియల్ లను అందించారని తెలిపినారు. మున్ముందు కూడా ఇలాగే విద్యవ్యవస్థకి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఆ యాజమన్యాన్ని కోరారు. వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దీవిస్ యాజమన్యం తరుపున కిషోర్ కుమార్ , గోపిలు మరియు కార్యాలయ సహాయ సంచాలకులు ప్రశాంత్ రెడ్డి , డిసిఇబి సెక్రటరీ పాండు నాయక్ , ఏ సి జి ఈ రఘురాంరెడ్డి , బుక్ డిపో మేనేజర్ రంగారాజన్ , ఎంఇఓలు నాగవర్ధన్ రెడ్డి , లక్ష్మీ సెక్టోరల్ అధికారులు జె. శ్రీనివాసులు , రాధ , లింగారెడ్డి , నరహరి మరియు ప్రధానోపాధ్యాయులు. రమేష్ , కార్యాలయ సిబ్బంది , విద్యార్థిని విద్యార్థునీలు పాల్గొన్నారు.

# ఆటోలో గర్భిణీ మహిళ సుఖ ప్రసవం



**-108 అంబులెన్స్ లో భువనగిరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 18 / మన వార్త తెలుగు దినపత్రిక జిల్లా ప్రతినిధి**

పూర్తి వివరాలు ఇలా.. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో బీహార్ నుంచి పని కోసం వలస వచ్చి నివాసముంటున్నటువంటి గర్భిణి మహిళ కుష్బూ దేవి (30సం) ఉదయం 11 గంటల సమయంలో పురిటి నొప్పులు రావడంతో ఆమె భర్త అఖిలేష్ యాదవ్ ఆటోలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే క్రమంలో భువనగిరి ఎల్లమ్మ టెంపుల్ హైవే వద్ద ఆటోలోనే గర్భిణీ మహిళ ప్రసవించడం జరిగింది. వెంటనే అప్రమత్తమైన ఆటోడ్రైవర్ 108 అంబులెన్స్ కి సమాచారం అందించడం జరిగింది. సంఘటన స్థలానికి 108 అంబులెన్స్ మరియు నియోనటల్ 108 అంబులెన్సు రెండు సంఘటన స్థలానికి చేరుకునే లోపే ఆటోలో ప్రసవించిన మహిళ మూడో కాన్పులో పండంటి ఆడబిడ్డ కి జన్మనివ్వడం జరిగింది. అది గమనించిన 108 సిబ్బంది వెంటనే నవజాత శిశువును మరియు తల్లిని అంబులెన్స్ లోకి చేర్చడం జరిగింది. అనంతరం మెరుగైన ప్రథమ చికిత్సను అందిస్తూ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి హుటాహుటిన తరలించారు. 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్టు సమాచారం. సకాలంలో స్పందించి తల్లి బిడ్డలను ఆసుపత్రిలో చేర్చిన 108 నియోనటల్ అంబులెన్స్ ఈఎంటి విశ్వం పైలట్ అభిలాష్ మరియు 108 ఎమర్జెన్సీ అంబులెన్స్ ఈఎంటి రాజేందర్ పైలెట్ లింగస్వామిలను కుటుంబ సభ్యులు మరియు స్థానికులు అభినందించారు.

## నేడు రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఉచిత రక్త నాళాల వైద్య శిబిరం




**-ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోండి...**

**-జిల్లా అధ్యక్షులు బుస్సా దశరథం...**

**వేములవాడ, జనవరి 18(మన వార్త ప్రతినిధి)**

వేములవాడ పట్టణ మరియు పరిసర గ్రామాల ప్రజలకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్య వైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఉదయం 10. 00 గంటలకు వేములవాడ పట్టణం లోని శ్రీ ఆర్య వైశ్య వాసవి నిత్యన్న సత్రం లో "ఏషియన్ వాస్కులర్ హాస్పిటల్, హైదరాబాద్" వారి చే "ఉచిత రక్త నాళాలు వైద్య శిబిరం "ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలందరూ ఈ ఉచిత సదవకాశాన్ని వినియోగించు కోగలరని,దాదాపు 5 వేల రూపాయలు గల చికిత్సలు ఈ హాస్పిటల్ వారిచే ఉచితంగా అందిచడం జరుగుతుందని , ప్రజలు ఎవరైనా ఈ రక్త నాళాల వ్యాధి తో బాధ పడుతున్న వారు ఈ అవకాశం ను వినియోగించు కోగలరని రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్య వైశ్య సంఘం (మహాసభ) జిల్లా అధ్యక్షులు బుస్సా దశరథం ఒక ప్రకటన లో తెలిపారు.

## ఉద్యోగస్తుల పదవి విరమణ 58 సంవత్సరాలు చేయండి




**-పి ఆర్ టి యు తెలంగాణ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఆర్ రామచందర్ రాథోడ్..**

**మహమ్మదాబాద్. జనవరి 18 (మన వార్త ప్రతినిధి ) :**

మహమ్మదాబాద్ గండీడ్ మండలాల్లో ఉన్న పాఠశాలలో గల ఉపాధ్యాయులతో కలిసి పి ఆర్ టి యు తెలంగాణ యూనియన్ క్యాలెండర్ పంపిణీ చేసిన పి ఆర్ టి యు తెలంగాణ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఆర్ రామచందర్ రాథోడ్ , ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉద్యోగం చేస్తున్న వ్యక్తులు 58 సంవత్సరాలకే పదవి విరమణ చేసేవారని గత ప్రభుత్వం 61 సంవత్సరాలు చేయడం వల్ల ఉద్యోగస్తుల ఆరోగ్యం సహకరించక వయసు పైబడిన ఉద్యోగస్తులు ఉద్యోగం చేయడం ఇబ్బందిగా ఉందని కొంతమంది అవస్థలు పడుతున్నారని,అలాగే మేము రిటైర్డ్ అయ్యే వరకు ఉపాధ్యాయ పోస్టులు లేక నిరుద్యోగులు ఉద్యోగులుగా అయ్యే అవకాశం లేదు, ఉద్యోగస్తుల వయస్సు పెంపు తగ్గించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించండి, రాష్ట్రంలో నిరుద్యోగులు లేకుండా చూడండి అని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగస్తుల వయస్సు 63 సంవత్సరాలు పెంచుతా అని అంటుంది, దీనివల్ల ఉద్యోగస్తులు వయస్సు పైబడే కొద్ది వారి శరీర పరంగా పనిచేయుటలో ఆలస్యం అవుతుందని కావలసిన విధంగా పనిచేయడం కుదరదు ఉద్యోగస్తులు అనేక కష్టాలు పడే అవకాశం ఉన్నది కనుక ప్రభుత్వం 63 సంవత్సరాల వయసు అనే మాట మరిచి ఉద్యోగస్తుల పదవి విరమణ 58 సంవత్సరాలే ఉండేలా చేసి ఉద్యోగస్తులు అందరికీ పుణ్యం కట్టుకోండి అని అన్నారు, ఈ కార్యక్రమంలోజిల్లా సెక్రటరీ పి విశాల్ కుమార్, గండీడ్, మహమ్మదాబాద్ మండలాల అధ్యక్షులు జి మహిపాల్ రెడ్డి, జే సూర్యనారాయణ, సెక్రటరీ జి సంజీవరెడ్డి, కే బాలయ్య.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత



**చందుర్తి మండలం జనవరి 18.( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన కేశవేణి కొమురయ్య కి 20 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయా నిధి చెక్కు మంజూరు కావడంతో, మంజూరైన చెక్కును శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు కేశవేణి కొమురయ్య మాట్లాడుతూ, చెక్కు మంజూరుకు కృషిచేసిన కిష్టంపేట కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు . ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముకుంద రెడ్డి, కిష్టంపేట, బండపల్లి ఎంపిటిసి మొకాన పెల్లి దేవరాజు, మంజుల, కిష్టంపేట కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు, వుగిలే శ్రీనివాస్,నాయకులు బాణాల లక్ష్మారెడ్డి, పోతుగంటి రఘుపతి,పుల్లూరి జేలెందర్, గ్రామస్తులు, పిట్టల రమేష్, వాసల నర్సయ్య, మొకానపెల్లి సంజీవ్,గడ్డం రమేష్, మ్యాదరి రాములు పాల్గొన్నారు.

# నేడు యుగపురుషుని 29వ వర్ధంతి




**-మరపురాని మహామనిషి విశ్వవిఖ్యాత నవరస నట సార్వభౌముడు ఎన్టీఆర్...**

**-కళామ్మతల్లి ముద్దుబిడ్డ ప్రజానేత ఎన్టీఆర్ కు వర్ధంతి నివాళి....**

**-ఎన్టీఆర్ కు నివాళులర్పించిన భువనగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 18 / మన వార్తా తెలుగు దినపత్రిక జిల్లా ప్రతినిధి**

తెలుగు దేశం పార్టీ వ్యవ స్థాపకులు , తెలుగు ప్రజల ఆత్మీయ అన్నగారు , ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజి ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 29 వ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం రోజు భువనగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పట్టణ పార్టీ అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్ గుప్త ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దూసరి చంద్ర శేఖర్ గౌడ్ , మాటూరి శ్రీనివాస్ , నాయిని విద్యాసాగర్ , మాటూరి ఆంజనేయులు , ఎనబోయిన కనకయ్య , సిరికొండ సైదులు , బర్ల యాదిరెడ్డి , దాసరి కృష్ణ , కాదరి నాగమల్లయ్య , మెడబోయిన దశరథ , ఉదరి శ్రీశైలం , సత్తి రెడ్డి , తదితర నాయకులు ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారకరామారావు పార్టీ స్థాపించిన 9 నెలలోనే దేశ రాజకీయ చరిత్రలో పెనుసంచలనం సృష్టించి కాంగ్రెస్ పార్టీని కూకటి వేళ్ళతో పెకిలించి తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని జాతీయ స్థాయిలో నిలబెట్టిన ఘనత ఎన్టీఆర్ ది. పెద ప్రజల కనీస అవసరాలు అయిన కూడు , గూడు , గుడ్డ వీటిని పేదలకు అందించాలని నిర్ణయించి అమలు చేసిన ఘనుడు ఎన్టీఆర్. తెలుగు ప్రజల అభివృద్ధికి ఆయన ఎంతో మేలు చేశాడని టిడిపి నేతలు ఈ సందర్భంగా గుర్తుచేశారు.

## మద్యం తాగి వాహనాలు నడిపిన వ్యక్తులకు కౌన్సిలింగ్, జరిమాణాలు, జైలు శిక్షలు




**వేములవాడ జనవరి 18 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

శనివారం రోజున త్రాగి వాహనం నడిపిన 75 మంది వ్యక్తులకు కౌన్సిలింగ్ జరిపి కోర్టులో హాజరు పరచడం జరిగింది. వేములవాడ కోర్ట్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ నలుగురి వ్యక్తులకు 2 రోజుల జైలు శిక్ష మరియు 2500 రూపాయల జరిమానాబీ ఐదుగురు వ్యక్తులకు ఒకరోజు జైలు శిక్ష మరియు 2500 రూపాయలు జరిమానాబీ ఏడుగురు వ్యక్తులకు మూడు రోజుల జైలు శిక్ష మరియు 2500 రూపాయలు జరిమానా బీ 41 మంది వ్యక్తులకు 1500 రూపాయలు జరిమానాబీ 12 మందికి 2500 రూపాయల జరిమానాబీ ఆరుగురికి 2500 రూపాయలు జరిమానా విధించడం జరిగిందని వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ బి.వీరప్రసాద్ తెలిపారు..

## మద్యం తాగి వాహనాలు నడిపిన నలుగురికి జైలు శిక్ష విధించిన న్యాయమూర్తి



**-ప్రకటన విడుదల చేసిన వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్...**

**వేములవాడ జనవరి 18 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

వేములవాడ రూరల్ సర్కిల్ పరిధిలోని బోయినపల్లి, వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో గత నెలలో వివిధ సందర్భాలలో జరిపిన వాహనాల తలఖీలలో మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ 32 మంది డ్రైవర్ల పై చార్జి షీటు దాఖలు చేసి ఈరోజు వేములవాడ కోర్టులో న్యాయమూర్తి ఎదుట ప్రవేశపెట్టగా, వారిలో ఇద్దరికీ ఐదు రోజులు జైలు శిక్ష మరియు జరిమానా, ఇద్దరికీ రెండు రోజుల చొప్పున జైలు శిక్ష మరియు జరిమానా మరియు మిగతా 28 మందికి జరిమానా విధించిన న్యాయమూర్తి. మొత్తంగా 64000 జరిమానా విధించడం జరిగింది. అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన కేసుల్లో పదిమందిని న్యాయమూర్తి ఎదుట ప్రవేశపెట్టగా ఒక్కొక్కరికి 1000 చొప్పున 10,000 రూపాయల జరిమానా విధించడం జరిగిందని వేములవాడ రూరల్ సిఐ ఎం శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

## బండపల్లి కట్ట మీద మట్టి పోయించిన నాయకులు....



**చందుర్తి మండలం. జనవరి 18.( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

చందుర్తి మండలం బండపల్లి చెరువు కట్టమీద మట్టి పోయించి బండపల్లి, కిష్టంపేట గ్రామ ప్రజలకు సౌకర్యంగా ఏర్పాట్లు చేస్తున్నారు వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్. ఈ సందర్భంగా కిష్టంపేట, బండపల్లి, మాజీ ఎంపిటిసి మొకాన పెల్లి దేవరాజు, మంజుల మాట్లాడుతూ,వర్షం పడి కట్ట మీద రోడ్డు పూర్తిగా పాడైపోయిన విషయాన్ని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి తెలుపగా వెంటనే స్పందించి సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం టిప్పర్ల సహాయంతో రోడ్డు మరమ్మత్తులు శనివారం ప్రారంభించారు .బండపల్లి, కిష్టంపేట గ్రామస్తులు ఆది శ్రీనివాస్ కి మరియు కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ బాణాల గంగారెడ్డి, సత్తి రెడ్డి, నాగిరెడ్డి,కిష్టంపేట, బండపల్లి ఎంపిటిసి మొకాన పెల్లి దేవరాజు, మంజుల, కిష్టంపేట కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు, వుగిలే శ్రీనివాస్,నాయకులు బాణాల లక్ష్మారెడ్డి, మ్యాదరి లచ్చయ్య,పోతుగంటి రంజిత్,భూమాండ్ల కొమురయ్య,భైరగోని గోపీ,పోతుగంటి రఘుపతి,పుల్లూరి జేలెందర్, గ్రామస్తులు, పిట్టల రమేష్, వాసల నర్సయ్య, మొకానపెల్లి సంజీవ్,గడ్డం రమేష్, మ్యాదరి రాములు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న ఆలయంలో అత్యంత వైభవంగా ప్రారంభమైన త్యాగరాజ ఆరాధన మహోత్సవాలు




**వేములవాడ జనవరి 18 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న నాద బ్రహ్మ లయ బ్రహ్మ సద్గురు శ్రీ త్యాగరాజ స్వామి వారి 72వ ఆరాధన ఉత్సవములను రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ప్రభుత్వ విప్ కామెంట్స్ వేములవాడను కలల నిలయంగా తీర్చిదిద్దుతాం.వేములవాడ రాజన్న ఆలయంలో జరుగుతున్న సద్గురు త్యాగరాజ స్వామి ఆరాధన ఉత్సవాలకు చరిత్ర ఉన్నది.గత ఏడు దశాబ్దాలుగా ప్రతి ఏటా ఆరాధన ఉత్సవాలు ఎంతో వైభవంగా నిర్వహించబడుతున్నాయి.ఇది చాలా గొప్ప విషయం మనకు గర్వకారణం.కళాకారులలో ఉన్నా కళలను వెలికి తీయడానికి త్యాగరాజ ఉత్సవాలు ఎంతగానో ఉపయోగపడతాయి.దక్షిణ కాశీగా పేరుగాంచిన రాజన్న ఆలయంలో 72 సంవత్సరాలుగా నిర్విరంగా కొనసాగడం అభినందనీయం పెద్దలు సాంబయ్య ప్రారంభించిన ఈ ఉత్సవాలు నేటికీ నిర్విరామంగా కొనసాగుతున్నాయి.రామభక్తి పరవశంతో వేలాది మహత్తరమైన కీర్తన రచించారు.వారి జీవిత చరిత్రను భావితరాల తెలియజేయాలి.త్యాగరాజు 800 కీర్తనలు 24000 రచనలు రచించారు.జగదానందకారక అనే కీర్తన ద్వారా శ్రీరాముని కున్న 108 పేర్లను ప్రస్తావిస్తూ ప్రఖ్యాత భక్తి విజయం నౌక చరితం అనే నాట్య రూపకాలను రచించాడు.త్యాగరాజ ఉత్సవాలు కళలను కాపాడుతూ, భక్తి భావం పెంపొందించడానికి ఎంతో కృషి కీర్తనల ద్వారా ఒక ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది.రాజన్న ఆలయాల్లో కళలను కాపాడే విధంగా సాంస్కృతిక కళాశాల నడపడం జరుగుతుంది.దానిని అప్ గ్రెడ్ చేసే దిశగా చర్యలు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రుల సహకారాలతో రాజన్న ఆలయంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి కృషి రాజన్న భక్తులకు మెరుగైన వసతలు కల్పించడానికి తగిన చర్యలు తీసుకుంటున్నాం.రాబోవు రోజుల్లో వచ్చే భక్తులకు దృష్టిలో పెట్టుకొని మరో 100 సంవత్సరాలు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు చర్యలు.మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నాం.రాజన్న ఆలయ అభివృద్ధి కి ప్రభుత్వం కట్టుబడి ఉంది.పొన్నం ప్రభాకర్, నా కోరిక రాజన్న ఆలయంలో అన్నదాన సత్రం నిర్మాణం చేపట్టడం.35 కోట్లతో అన్నదాన సత్రం ఏర్పాటు.ప్రతీ రోజూ 10 వేల మంది భక్తులు భోజనం చేసేలా అన్నదాన సత్రం నిది 100 కోట్లకు పెంచేదుకు కృషి.మొన్న పొన్నం ప్రభాకర్ 45 లక్షలు,నేను 10 లక్షలు విరాళంగా ఇవ్వడం జరిగింది.ప్రాచీన కళలను కాపాడే దిశగా చర్యలు..

## ఆక్రమణకు గురైన దళితుల భూమిని కాపాడాలని తహసిల్దార్ కు వినతి




**జమ్మికుంట, జనవరి 18( మన వార్త ప్రతినిధి ):**
దళితుల భూమిని ఆక్రమించి విక్రయాలు చేస్తున్న వ్యక్తి పై చర్యలు తీసుకోని,న్యాయం చేయాలని బాధితులు జమ్మికుంట తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. జమ్మికుంట మండలం పరిధి కోరపల్లి వెంకటేశ్వర పల్లె గ్రామంలోని పేద దళితుల భూమి అన్యాయంగా అక్రమంగా సాధాబాయినామా ధరణి వచ్చిన క్రమంలో అక్రమంగా 13 బి లు సృష్టించి సుమారు 20 నుండి 30 ఎకరాల భూమిని బోయిని సమ్మయ్య అనే వ్యక్తి ఆక్రమించి విక్రయాలు చేస్తున్నాడని వినతి పత్రంలో పేర్కొన్నారు. తాను 20 సంవత్సరాలు నుండి ఇదే పనిగా పెట్టుకొని పేదల భూములను వారికి తెలియకుండా 13 బీ లు తయారుచేసి ఇన్ని రోజులు ఈ అక్రమ పట్టాల ద్వారా రైతుబంధు పొందుతూ, ఇదే భూములను రియల్ ఎస్టేట్లో వ్యాపారులకు అమ్మే పనిగా పెట్టుకొని పేద దళితులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని తెలిపారు. కోరపల్లి వెంకటేశ్వర పల్లెలోని దళితులు కాయ కష్టం చేసి పైసా పైసా కుదబెట్టుకొని గతంలో దొరలు, భూస్వాముల దగ్గర నుండి కొనుగోలు చేసి, పట్టా ఎలా చేసుకోవాలో తెలియక కేవలం భూమి పై పంట పండించుకొని జీవనం కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. సమ్మయ్యా అనే వ్యక్తి తెలివిగా అధికారులను మచ్చిక చేసుకుని గతంలో ఏవైతే వ్యవసాయ భూములు ఆన్లైన్ కాకుండా పట్టాలు కాకుండా ఉన్న వాటిపై కన్నేసి అనేక చోట్ల భూములను తనపై తన కుటుంబ సభ్యులపై అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకొని, భూములను చేతులు మారుస్తూ వ్యవహరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సదరు వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని,తమకు పట్టాలు ఇప్పిచి న్యాయం చేయాలని కోరారు. పోచయ్య,ఐలయ్య, రవి,అనిల్ బాధితులు పాల్గొన్నారు.

## జన్మదిన సందర్భంగా నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ



**లక్షెట్టిపేట జనవరి 18 (మన వార్త రిపోర్టర్ మధు చారి)** శ్రీ శివ సాయి గణేష్ సేవా సమితి లక్షెట్టిపేట వారి ఆధ్వర్యంలో ఇద్దరు నిరుపేద మహిళలకు నిత్యవసర సరుకుల పంపిణీ చేశారు శ్రీ పాటి బండ్ల ప్రసన్న శ్రీరామమూర్తి గార్ల మనుమడు అయిన రాయ్ జన్మదిన సందర్భంగా తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు నిరుపేద కుటుంబాలకు చెందిన 1) జంగం లింగయ్య 2) లింగంపల్లి నర్సమ్మ అనె కుటుంబాలకు తలా 1500రూపాయల నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమం అద్యక్షుల వారి ఆధ్వర్యంలో జరిగినది ఇట్టి కార్యక్రమం పాల్గొన్న సభ్యులు నార్ల సుమతమ్మ, నరేందుల భీమన్న ,నరేందుల ప్రభాకర్, పెట్టం తిరుపతి, వినోద్ శర్మ , జైన శ్రీనివాస్ ,నలుమాసు ధనలక్ష్మి శ్రీనివాస్ ,తాటికొండ రమాదేవి, గోపతి స్వామి తదితరులు పాల్గొన్నారు

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన మాజీ ఎంపీటీసీ



**ఇల్లంతకుంట జనవరి: 18 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు ఐదు లక్షల సీసీ రోడ్డు పనులను మాజీ ఎంపీటీసీ కారేదా స్వప్న కరుణాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొని కవ్వంపల్లికి కృతజ్ఞతలు తెలిపారు.

## జనవరి 25 నుండి సంగారెడ్డిలో జరుగు సిపిఎం రాష్ట్ర 4వ
# మహా సభలను జయప్రదం చేయండి




**వేములవాడ జనవరి 18 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
బోయిన్పల్లి మండల కేంద్రంలో రాష్ట్ర మహాసభల పోస్టర్ విడుదలచేయడం జరిగింది.
బోయిన్పల్లి మండల సిపిఎం పార్టీ శాఖ తరపున కార్మిక వర్గాలకు పిలుపు. కష్టజీవుల పార్టీ కమ్యూనిస్టు పార్టీ మా ర్కి స్టు సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలు జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్నాయి. 25న సంగారెడ్డిలో జరుగు భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు, కార్మికులు, కష్టజీవులు, పెద్ద సంఖ్యలో తరలివెళ్ళి సంగారెడ్డి లో జరిగే రాష్ట్ర సిపిఎం పార్టీమహాసభలను విజయవంతం చేయాలని మండల కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరణ మండల నాయకులు ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా గురజాల శ్రీధర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలలో ప్రజా సమస్యలపై సిపిఎం చేసిన పోరాటాలను, సాధించిన విజయాలను చర్చించి భవిష్యత్తులో రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం చేయవలసిన పోరాటాలకు ఈ సభ వేదిక అవుతుంది. ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించే మతోన్మాత భావజాలానికి వ్యతిరేకంగా ప్రజలను ఐక్యంగా ఉంచి సంఘటితం చేసేందుకు భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుంది. ఈ మహాసభలకు జిల్లా నలుమూలల నుంచిపెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునివ్వడం జరుగుతుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, అలాగే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లాగా విభజించి కార్మిక చట్టాలను రద్దుచేసి, కార్మికులు తమ హక్కుల కోసం నిరసన వ్యక్త పరచకుండా, సమ్మె చేసే హక్కు లేకుండానిరంకుశంగా వ్యవహరిస్తూ వారి హక్కులను కాలరాసే విధంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం వ్య హరిస్తుంది. అలాగే మహాసభలో రైతులు, మహిళా కార్మికులు, విద్యార్థి యువజనులు సామాజిక తరగతులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి భవిష్యత్తులో పోరాటాలకు వేదిక అవుతుంది. ఈ మహాసభలకు సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్, బివి రాఘవులు, అలాగే రాష్ట్ర సిపిఎం పార్టీ కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్ర ము. అగ్ర నాయకులు పాల్గొనడం జరుగుతుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి కార్మిక వర్గం, అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాల్సిందిగా మండల సిపిఎం పార్టీ శాఖ విజ్ఞప్తి చేస్తుంది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్, మరియు కార్మికులు రాజనర్సు, కడుదుల రవి, గూడ లచ్చిరెడ్డి, అలువల అంజయ్య , అల్వాల నాంపల్లి, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు నూతన రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి..



**–30 వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసరి మధుకర్ రావు...**
**హుజురాబాద్, జనవరి 18( మన వార్త ప్రతినిధి):**
హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని 30 వ వార్డు విద్యానగర్ – గాంధీనగర్ లోని కాలనీలో నివసించే అర్హులైన ప్రతి ఒక్కరికి, నిరుపేదలకు నూతన రేషన్ కార్డులు, అలాగే కాలనీలో ఖాళీ స్థలాలు ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు, ఏమీ లేని ఇల్లు కిరాయి ఉండే నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కట్టించి గాని, లేక గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హుజురాబాద్ ప్రాంతంలోని సిర్సపల్లి రోడ్డు వద్ద నిర్మించిన డబుల్ బెడ్ రూములు, ఖాళీ ఇంటి స్థలాలు కేటాయించాలని 30 వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసరి మధుకర్ రావు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీల అమలులో భాగంగా ప్రజా పాలన కార్యక్రమంలో ఇంటి ఖాళీ స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని నిరుపేదలకు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని రూపొందించిందని, దీనితో కొంతమంది ఇంటి ఖాళీ స్థలం ఉన్నవారు దరఖాస్తులు చేసుకోగా ఇంటి ఖాళీ స్థలం లేని నిరుపేదలు దరఖాస్తులోని ఇందిరమ్మ ఇల్లు పథకం షెడ్యూల్ కాలంలో మార్క్ పెట్టలేదు. దీనితో ఇందిరమ్మ ఇల్లు సర్వే చేసే అధికారులు మార్కు చేయని నిరుపేదల ఇండ్లలో సర్వే చేయలేదని, ఇంటి ఖాళి స్థలం లేని నిరుపేదలు దిగులుతో ఉన్నారని అన్నారు. కాబట్టి ఖాళీ స్థలం లేని నిరుపేదలకు మొదటి ప్రాధాన్యమిచ్చి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి గాని, లేదా గతంలో కట్టిన డబుల్ బెడ్ రూములు కేటాయించిన తర్వాతనే మిగతా ఇంటి ఖాళీ స్థలం ఉన్న వారి గురించి ప్రభుత్వం ఆలోచించాలని, అలాగే కుల గణన సర్వే ద్వారా నూతన రేషన్ కార్డులు ఇస్తామని ప్రభుత్వం తెలిపినప్పటికి కుల గణన సర్వే సమయంలో కొంతమంది ఆయా ప్రాంతాలలో లేక ఇతర పనుల నిమిత్తం వారు ఇతర ప్రదేశాలకు పోవడం ద్వారా కొంత మంది సర్వేలో పాల్గొనలేకపోయారని అన్నారు. కాబట్టి సర్వేలో పాల్గొనని వారిని కూడా మళ్లీ సర్వే చేసి అర్హులైన వారందరికీ నూతన రేషన్ కార్డులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, జిల్లా మంత్రులను, ప్రజా ప్రతినిధులను, అధికారులను అభ్యర్థించారు.

## వృద్ధాశ్రమంలో ఘనంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు సురా స్రవంతి జన్మదిన వేడుకలు



**వేములవాడ జనవరి 18 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
హనుమకొండలో గల సహృదయ అనాధ వృద్ధాశ్రమంలో శనివారం రోజున సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి పుట్టినరోజు సందర్భంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో సహృదయ అనాధ వృద్ధ ఆశ్రమంలో నివసిస్తున్న 78 మంది అనాధ వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమమానికి ముఖ్య అతిదిగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్. చంటి ముదిరాజ్ గారు రావడం జరిగింది. ఈ సందర్భంగా సూర స్రవంతి కుటుంబ సభ్యులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఆశ్రమంలోనీ వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకులు మహమ్మద్ చోటు, లక్ష్మి, ఉమ్మడి వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు చెట్టిపల్లి దేవిక, వరంగల్ జిల్లా కన్వీనర్ కోడి విజయలత,బండారి రాజు,సౌరం అభిలాష్, కల్పన,సురేష్ పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నిర్మూలనకు సమిష్టిగా కృషి చేద్దాం



**–పోస్టర్ ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...**
డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు డ్రగ్స్, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజలను జాగృతం చేసేందుకు తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్రవ్యాప్త ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిర్వహించబోయే డ్రగ్స్ వ్యతిరేక ప్రచార కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను శనివారం రోజున వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని గెస్ట్ హౌస్ లో ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టీఎస్ జేయు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు కొల్లూరు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి గున్నాల నరేష్ ఉపాధ్యక్షులు దూస రాజేందర్ కోడం కనకయ్య కొలగాని చందు ఏనుగుల శ్రీనివాస్ చిలుకదాసు కోడం సంతోష్ మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు సైబర్ నేరాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ పై అవగాహన పెంపొందించుకోవాలి




**–"ఖాకీ కిడ్స్" కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్..**
**ఇల్లంతకుంట జనవరి: 18 (మనవార్త ప్రతినిధి బొంగోని రాజు)**
సైబర్ నేరాల నియంత్రణయే లక్ష్యంగా విద్యార్థి దశ నుండి విద్యార్థులకు సైబర్ నేరలపై,ట్రాఫిక్ సిగ్నల్స్ పై అవగాహన కల్పించి సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దాడమే లక్ష్యంగా("ఖాకీ కిడ్స్")కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన జిల్లా ఎస్పీ. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఖాకీ కిడ్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్,లైబ్రరీ చైర్మన్ సత్యనారాయణ,విద్యార్థులు,పోలీస్ అధికారులతో కలసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ. ఎక్కడైతే శాంతి భద్రతలు అదుపులో ఉంటాయో అక్కడే అభివృద్ధి సాధ్యంమని,పోలీసు శాఖ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తుందని,జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు చేరువగా యువతకు క్రీడా పోటీలు,ఆరోగ్య శిబిరాలు,డ్రైవింగ్ లెసెన్స్,సీసీ కెమెరాల ఎర్పాటు మొదలగు సామాజిక కార్యక్రమాలు చేపడుతూ,శాంతి భద్రతల పరిరక్షణతో పాటుగా ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా జిల్లా పోలీసులు పని తీరు అభినందనీయం అన్నారు. ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరగాళ్లు కొంత కొంత మోసలతో ప్రజలను మోసాగిస్తున్నారని,అట్టి మోసాల బారిన ప్రజలు పడకూడదనే ఉద్దేశ్యంతో ప్రతి పోలీస్ స్టేషన్లలో సైబర్ వారియర్ లను ఎంపిక చేసి వారికి సైబర్ నేరాలు జరుగు విధానం,ట్రాఫిక్ నియమలపై శిక్షణ ఇచ్చి జిల్లాలో ఉన్న అన్ని కళాశాల్లో,పాఠశాలల్లో విద్యార్థులకు ఇంటర్నెట్ దుర్వినియోగం,ఆన్లైన్ మోసాలు,సైబర్ మోసాల భారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతున్నారు. విద్యార్థులు ఖాకి కిడ్స్ కార్యక్రమన్ని సద్వినియోగం చేసుకొని తల్లిదండ్రులకి,కుటుంబ సభ్యులకు,ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులు మంచిని స్వికరించి చెడుకు దూరంగా ఉండాలని,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్,వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి గార్లని స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్ లో ఉన్నత స్థానాల్లో స్థిరపడి తల్లితండ్రులకు,పుట్టున గ్రామానికి గొప్ప పేరు తీసుకురావాలని,సంకల్పం,మనోబలం ఉంటే మనం అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చాని అన్నారు. విద్యార్థుల జీవితంలో పదవ తరగతి పరీక్షలు మొదటి అడుగని,మార్చ్ లో నిర్వహించే పదవ తరగతి పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. రాజన్న ఆలయంలో ఇటీవల జరిగిన పాప అపహరణ కేసును చాకచక్యంగా ఛేదించి రాష్ట్ర స్థాయిలో జిల్లా పోలీస్ వారు మంచి పెరు తెచ్చుకున్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ. తల్లిదండ్రులు,ప్రజలు పిల్లలు చెప్పితే తప్పక పాటిస్తారనే ఉద్దేశ్యంతో ఖాకీ కిడ్స్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్లో ఉన్న సైబర్ వారియర్లకు సైబర్ నేరాలకు జరుగు విధానం,ఎలా అరికట్టాలి,ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించి రానున్న మూడు నెలల్లో జిల్లాలో ఉన్న అన్ని కళాశాలలో,పాఠశాలలోని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అనంతరం గ్రామాలలోని ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుదన్నారు. విద్యార్థులు సోషల్ మీడియాకి దూరంగా ఉండాలని,ప్రతి ఒక్కరు సోషల్ మీడియాలలో వ్యక్తిగత గోప్యత పాటించాలని,ప్రస్తుతం ఎక్కువగా వస్తున్న డిజిటల్ అరెస్ట్,ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్,ఓటిపి ఫ్రాడ్,సోషల్ మీడియాలో వచ్చే ఉద్యోగ ప్రకటనలు,అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే విడియో కాల్స్ కుఫ్రాడ్(ఓఎల్ఎక్స్) ఫ్రాడ్ లాంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూప,డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,సి.ఐ లు కృష్ణ,శ్రీనివాస్,వీరప్రసాద్,శ్రీనివాస్,ఆర్.ఐ లు మధుకర్,రమేష్ ,ఎస్.ఐ లు,విద్యార్థులు పాల్గొన్నారు.

# మరుపురాని మహామనిషి ఎన్టీఆర్–మోతె రాజిరెడ్డి...



**వేములవాడ జనవరి 18 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 29 వ వర్ధంతి సందర్బంగా సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో టీడీపి మరియు టి,ఎన్,ఎస్,ఎఫ్ నాయకులు మిద్దె ప్రకాష్(6)వసారి ,శ్యాగ ప్రశాంత్ (8) వసారి రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్బంగా టీడీపి వేములవాడ నియోజకవర్గ అడాక్ కమిటీ సభ్యులు,టి,ఎన్,ఎస్,ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షులు మోతె రాజిరెడ్డి మాట్లాడుతూ సమాజమే దేవాలయం,ప్రజలే దేవుళ్ళు అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది,నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్. బడుగు బలహీనవర్గాల వారికి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన సమతావాది,స్త్రీలకు సాధికారతనిచ్చిన గొప్ప మహనీయులు ఎన్టీఆర్ అని అన్నారు. సంక్షేమం,అభివృద్ధి, సుపరిపాలనతో అధికారం అంటే పేదల జీవితాలు మార్చేందుకు వచ్చిన అవకాశం అని నిరూపించిన మహనీయులు ఎన్టీఆర్. ఆశించిన సమసమాజాన్ని సాధించుకుందాం. ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పనిచేస్తామని తెలుగుజాతి గొప్పతనాన్ని ప్రపంచానికి కంకణబద్ధులై ఉన్నామని తెలుపుతూ ఆ యుగపురుషునికి వర్ధంతి సందర్భంగా నివాళులు మరొకసారి ఘననివాళులు అర్పిస్తూ శ్యాగ ప్రశాంత్,మిద్దె ప్రకాష్ లను అభినందిచారు.

## పట్టభద్రుల సమస్యలు తెలిసినవాడను ఒక్క అవకాశం ఇవ్వండి మార్పు చూపెడతాను



**–పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు...**

**ఇల్లంతకుంట జనవరి: 18 (మనవార్త ప్రతినిధి బొంగోని రాజు)**

ఇల్లంతకుంట మండల కేంద్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా శనివారం రోజున ఇల్లంతకుంటమండలంలో పట్టభద్రులతో సమావేశమై ప్రభుత్వాలు పట్టభద్రులను లేనిపోని ఉచిత హామీలు ఇచ్చి అవి నెరవేర్చలేక ఏవో సాకులు చెప్పి ప్రజలను మభ్యపెడుతున్నాయని అన్నారు ముఖ్యంగా ఈ రోజు పట్టభద్రుల జీవితాలతో ఆటలాడుతున్నారని అన్నారు.పట్టబద్రులకు అవసరమైన ఉద్యోగాలు కావచ్చు రిసోర్స్మెంట్ కల్పించడంలో ప్రభుత్వాలు ఎలాంటి ముందు చూపు లేకుండా వ్యవహరిస్తున్నాయని అన్నారు.ఈరోజు చూసినట్లయితే ప్రభుత్వాలు నెరవేర్చలేని హామీలను ఇచ్చి పట్టభద్రులను ప్రజలను ఓటర్లను అందరిని మోసం చేస్తుందని అన్నారు.పట్టభద్రుడు ఇకనైనా ఆలోచన చేసి సరైన వ్యక్తిని ఎన్నుకోవాలని కోరారు ప్రజా సమస్యల పట్ల పట్టబదుల సమస్య పాట అవగాహన ఉన్నటువంటి తనను గెలిపిస్తే పట్టభద్రులకు ప్రతి మండలముకు రిసోర్స్మెంట్ కల్పించే క్లబ్బులను ఏర్పాటు చేసి వాటి ద్వారా పట్టభద్రులకు అవసరమైన గేమ్స్ కావచ్చు మెటీరియల్స్ కావచ్చు ఈ క్లబ్బుల ద్వారా అందించి వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని అన్నారు ప్రజా సేవకై వస్తున్నానని సంపాదించిన కోట్లు ఖర్చుపెట్టి కోట్లతో ఓట్లు దండుకోవడానికి రావట్లేదు సేవ చేయడానికి సేవే పరమావధిగా మీ వాడిగా మీ ముందుకు వస్తున్నానని అన్నారు పట్టభద్రులు ఆలోచించి ప్రశ్నించే గళాన్ని శాసనమండలికి పంపితే శాసనమండలిలో పట్టభద్రుల సమస్యలపై పోరాటం చేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఇల్లంతకుంట లో క్రికెట్ క్రీడాకారులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల ట్రస్మ అధ్యక్షులు తూముకుంట శ్రీనివాసరెడ్డి,ఉపాధ్యక్షులు మధుకర్ రెడ్డి,కోశాధికారి రమేష్,ట్రస్మా సభ్యులు సురేందర్,శ్రీనివాస్ రెడ్డి,శ్రీధర్,పండరినాథ్,సత్యనారాయణ,కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నుండి విద్యార్థులను కాపాడాలి




**–అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి..**

**ములుగు జనవరి 18 మనవార్త**

మత్తు పదార్థాల వినియోగం బారిన పడకుండా విద్యార్థులను కాపాడాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి. ఎక్సైజ్, పోలీసు అధికారులకు సూచించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై ఎక్సైజ్, పోలీస్ సహా వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో కళాశాలలు, వివిధ వసతి గృహాలను సందర్శించాలని అన్నారు. అక్కడ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి విద్యార్థులు పెడదోవ పట్టకుండా చూడాలని పేర్కొన్నారు.జిల్లాలో గంజాయి, డ్రగ్స్ వాడకం పూర్తిగా నిరోధించాలని సూచించారు. ఎక్కడైనా, ఎవరైనా డ్రగ్స్ వినియోగించినట్లు తేలితే వారికి డి అడిక్షన్ సెంటర్ లో కౌన్సిలింగ్ ఇప్పించాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ లు, ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల ప్రవర్తనను పరిశీలించాలని సూచించారు. ఏవైనా అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో డిసిఆర్బీ డి ఎస్ పి కిషోర్, ఆంటీ నార్కోటిక్ డి ఎస్ పి సైదులు, కలెక్టరేట్ కార్యాలయ సూపర్ ఇండెంట్ మహేష్ బాబు,డి ఈ ఓ పాణిని, డిఐఓ, సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## ధర్మజాగృతి మహాసభ ను విజయవంతం చేయండి



**–బిబీజేపీ గజ్వేల్ మండల నాయకులు బారు అరవింద్,గజ్వేల్ పట్టణ బిజెపి నాయకులు నాయిని సందీప్, సోమేశ్వరు పంతులు..**

**గజ్వేల్ జనవరి 18(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

నా దేశం నాధర్మం సనాతన బోర్డే మన లక్ష్యంగా జనవరి 19న ధర్మజాగృతి మహాసభను అన్ని హిందూ ధార్మిక సంఘాల ఆద్వర్యంలో జరగబోయే సనాతన హిందూర్మజాగృతి సేవా సంస్థ చేపడుతున్న ఇట్టి ధర్మజాగృతి మహాసభకు చిన్న, పెద్ద,యువతి,యువకులు,హిందూ బందువులందరూ కదలి రావాలని మీతో పాటు మరో ముగ్గురిని తీసుకొని వచ్చి మన హైందవ ఐక్యతను చాటాలని తెలియజేశారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన డోకురి ప్రభాకర్ రెడ్డి



**జనవరి 18 మన వార్త ప్రతినిధి**

తలకొండపల్లి మండలం మాదాయపల్లి గ్రామానికి చెందిన తుడుం బాలమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్నతలకొండ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డో కురి ప్రభాకర్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ 3,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆయిల్ శ్రీనివాస్ గౌడ్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తుడుం కిరణ్ మాదిగ, తుడుం సుల్తాన్, ముదిగొండ ఎల్లయ్య, దశరథం, తుడుం భాస్కర్, తుడుం రాజు,తుడుం శ్రీను, తుడుం శ్రీశైలం, ముదిగొండ అశోక్, ముదిగొండ ప్రశాంత్, కడ్తాల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక అప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలి



**–యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 18 / మన వార్త తెలుగు దినపత్రిక జిల్లా ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా , కొత్త రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఇండ్ల జారీకి అర్హులైన లబ్ధిదారులకు ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా చేపట్టడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.శనివారం రోజు ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం రాఘవపురం గ్రామంలో రైతు భరోసా , రేషన్ కార్డుల జారీకి అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పర్యవేక్షించి పలు సూచనలు చేశారు. త్వరితగతిన ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలనీ , తప్పిదాలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల జాబితా రూపొందించాలన్నారు. పూర్తి శిఖం లోనే ఉన్న వ్యవసాయ యోగ్యము కాని భూముల గురించి అధికారులు కలెక్టర్ కు వివరించారు. వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని తెలిపారు. అర్హుల ఎంపిక ఎంత ముఖ్యమో అనర్హుల ఏరి వేత కూడా అంతే ముఖ్యం అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకూ అనుగుణంగా రైతు భరోసా పథకానికి సంబంధించిన వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు. భూభారతి (ధరణి ) పోర్టల్ లో నమోదైన వ్యవసాయ భూములకే రైతు భరోసా వర్తించడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి రికార్డులను పరిశీలించారు. ఫీల్డ్ వెరిఫికేషన్ లో తప్పిదాలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దారిద్ర రేఖకు దిగువన ఉన్న వారికీ ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధర్ , సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల మేధస్సును వెలికి తీసేందుకు ప్రథమ్ సంస్థ కృషి



**జహీరాబాద్, జనవరి 18 (మన వార్తా):** పిల్లల పిల్లల మేధస్సు లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రథమ్ సంస్థ కృషి చేస్తుందని సంస్థ సమన్వయకర్త సుధాకర్ అన్నారు. అందులో భాగంగానే ప్రథమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆర్ట్స్, క్రాఫ్ట్స్ మేళా ను నిర్వహించారు. జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండలంలోని నాగిరెడ్డి పల్లి గ్రామంలో నిర్వహించిన ఈ మేళాలో 1వ తరగతి నుంచి 5వ తరగతి పిల్లలు, ప్రధాన ఉపాధ్యాయులు శైలజా, శ్రీకరి, సురేఖ, ప్రవళిక, ప్రథమ్ సంస్థ జిల్లా కొ ఆర్డినేటర్ గోపాల్, విద్యార్థులు తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుధాలను,అజ్ఞాతాన్ని వీడండి జనజీవన స్రవంతిలో కలవండి..



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 18( మన వార్తా ప్రతినిధి )**లొంగిపోయిన మావోయిస్టుల కుటుంబాలతో మరియు అజ్ఞాతంలో ఉన్న వారి కుటుంబాలతో చర్ల పోలీస్ స్టేషన్లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసిన జిల్లా పోలీసులుఈ రోజు చర్ల పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారి పిలుపు మేరకు గత సంవత్సర కాలం నుండి లొంగిపోయిన మావోయిస్టు సభ్యుల కుటుంబాలు మరియు జిల్లా నుండి అజ్ఞాతంలో ఉన్న వారి కుటుంబాలతో ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగానే చత్తీస్గడ్ రాష్ట్రం,సుక్మా జిల్లా ఎర్రపల్లి ఆర్ పి సి కి చెందిన 22 మంది మావోయిస్టు పార్టీ మిలీషియా సభ్యులు ఈ రోజు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లొంగిపోయిన వారికి అందిస్తున్న పునరావాస పాలసీకి ఆకర్షితులై ఈ 22 మంది మిలీషియా సభ్యులు లొంగిపోవడం జరిగిందని ఎస్పీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ గారితో పాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పంకజ్ పరితోష్ ఐపిఎస్,భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ లు కూడా పాల్గొన్నారు.గత సంవత్సర కాలంలో లొంగిపోయిన 36 మంది మావోయిస్టు పార్టీ సభ్యుల కుటుంబాలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు పోలీస్ శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలియజేసారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం లొంగిపోయిన వారికి అందిస్తున్న ప్రతిఫలాలను వెంటనే వారికి అందేలా పోలీస్ శాఖ బాధ్యత తీసుకొని పనిచేస్తుందని తెలిపారు.గత సంవత్సరంలో జిల్లా నుండి మావోయిస్టు పార్టీలో వివిధ కేడర్లలో అజ్ఞాత జీవనాన్ని గడిపి జిల్లా పోలీసులు చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై 36 మంది సభ్యులు లొంగిపోవడం జరిగిందని తెలియజేసారు.ఇంకా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి అజ్ఞాత జీవితాన్ని గడుపుతున్న వారు కూడా లొంగిపోయి కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవనాన్ని గడపాలని విజ్ఞప్తి చేశారు.మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజలకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ విద్య, వైద్యం,రవాణా సౌకర్యాలు కల్పించే విధంగా కృషి చేస్తుందని అన్నారు.జిల్లాలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తూ అక్కడ చదువుకునే యువత ఉద్యోగాలు సాధించే విధంగా మరియు వారికి అవసరమైన సౌకర్యాలను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.ప్రధానంగా వారు ఎదుర్కొంటున్న కుల ధ్రువీకరణ పత్రాల మంజూరు విషయంలో జిల్లా కలెక్టర్ మరియు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అట్టి సమస్యను అతిత్వరలోనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజలకు అన్ని రకాల ప్రభుత్వ పథకాలు అందే విధంగా చేస్తామని అన్నారు.అభివృద్ధి నిరోధకులుగా మారిన నిషేధిత సిపిఐ మావోయిస్టులకు ఎవ్వరూ సహాయ సహకారాలు అందించవద్దని కోరారు.అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న లొంగిపోయిన సభ్యులు మరియు వారి కుటుంబాలకు ఏర్పాటు చేసిన సహాపంక్తి విందులో పోలీస్ అధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా ఏర్పాటు చేసిన చర్ల సీఐ రాజు వర్మ, దుమ్ముగూడెం సీఐ అశోక్,ఎస్సై నర్సిరెడ్డి మరియు పోలీసు సిబ్బందిని ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు.

## సర్వేను పరిశీలించిన అదనపు కలెక్టర్



**హనుమకొండ మనవార్తప్రతినిధి (కొడెపాకశ్రీకాంత్)** జనవరి 18: రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలను ప్రభుత్వం అందించనున్న నేపథ్యంలో హనుమకొండ హంటర్ రోడ్డు న్యూశాయంపేట లో నిర్వహిస్తున్న సర్వేను జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి శనివారం పరిశీలించారు.ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలిస్తూ ఇంటింటి సర్వే సాగుతుండగా సర్వే తీరును గురించి అధికారులను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.వివరాల సేకరణలో భాగంగా సర్వే గురించిన అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా కే బోల్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఐ వై సి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 18 ( మన వార్త ప్రతినిధి )**

దేశవ్యాప్తంగా యువతి యువతను మేలుకొల్పి, పేదల పక్షాన ప్రశ్నించే గొంతుకలనూ తయారు చేయడమే “ యంగ్ ఇండియా కే బోల్” కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ తో కలసి యంగ్ ఇండియా కే బోల్ సీజన్ – 5 కి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దేశవ్యాప్తంగా ఉన్న యువతను పేద ప్రజల పక్షాన పోరాటంలో చేయడంలో భాగంగా యంగ్ ఇండియా కే సీజన్ – 5ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. సమస్యల పరిష్కారంలో యువత ముందు వరుసలో ఉండాలనే మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని, యంగ్ ఇండియా కే బోల్ ఎన్ రోల్మెంట్ కార్యక్రమం ఈ నెల 30 వరకు పొడిగించారని, ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలనుకునే యువతి యువకులు గూగుల్ లో లింక్ అందుబాటులో ఉందని, అందులో వివరాలను పొందుపరిచే భాగస్వాములు కావచ్చన్నారు. గెలుపొందిన వారికి నగదు బహుమతుల ప్రధానం ఉంటుందని తెలిపారు. ఇందులో గెలిచిన వారికీ ఏఐసీసీ జాతీయ అధికార ప్రతినిధిగా నియమించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం అసెంబ్లీ ప్రెసిడెంట్ తరుణ్ రెడ్డి, చైతన్య, రవి, గుండాల మండల ప్రెసిడెంట్ అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి మతిన్, పవన్, సుజాతనగర్ మండల ప్రెసిడెంట్ శ్రీకాంత్, చుంచుపల్లి మండల ప్రెసిడెంట్ శివ, ఇల్లందు ఏఎంసి చైర్మన్, గుండాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## దారికి ఇరువైపులా ప్రమాదకరంగా ఉన్న ముళ్ళ చెట్ల తొలగింపు..



**జమ్మికుంట, జనవరి 18( మన వార్త ప్రతినిధి ):**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధి ఆబాది జమ్మికుంటలోని వైకుంఠధామం పనులను మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు పరిశీలించారు. పెద్దంపల్లి గ్రామానికీ వెళ్లే మూల మలుపు వద్ద రోడ్డుకు ఇరువైపుల పెరిగిన చెట్లతో వాహనదారులకు రోడ్డు కనపడక ప్రమాదాలు కారణమవుతున్న చెట్లను తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేయించారు.మున్సిపల్ చైర్మెన్ రాజేశ్వర రావు తో పాటు స్థానిక కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్ ,కౌన్సిలర్ గాజుల భాస్కర్,మాజీ ఎం పీ పి మమతా-దుర్గాప్రసాద్ ,పర్లపల్లి రమేశ్ ,నిమ్మల శంకర్, గ్రామ ప్రజలు, తదితరులు వున్నారు.

## మనవార్త దిన పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన కడియం కావ్య



**హనుమకొండ (మనవార్త ప్రతినిధి )జనవరి 18:** సమాజం లో జర్నలిస్ట్ ల పాత్ర కీలకమని వరంగల్ పార్లమెంట్ ఎంపీ కడియం కావ్య అన్నారు.మన వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఎంపీ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వెలుపడే ప్రతి విషయాలను ప్రజలకు చేరవేస్తూ నిత్యం ప్రజల కోసం నిరంతరం ప్రజాసేవలో ప్రజల పక్షానఉండలని అన్నారు. మనవార్త యజమాన్యానికి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు . ఈ కార్యక్రమంలో మన వార్త రిపోర్టర్ కొడెపాక శ్రీకాంత్ మాదిగ జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు



**జనవరి 18 మనవార్త ప్రతినిధి**
తలకొండపల్లి మండల కేంద్రంలో ఘనంగా కల్వకుర్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని కేక్ కటింగ్ చేయడం జరిగింది. అదే విధంగా తలకొండపల్లి మండల నాయకులు మొత్తం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండల అధికారులు అనధికారులు పార్టీ కుటుంబ సభ్యులు యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు మీడియా మిత్రులు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి



**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్..**
**ఏటూరునాగారం 18 మనవార్త**
మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వైద్య సిబ్బందిని ఆదేశించారు.శనివారం సాయంత్రం ఏటూరునాగారం లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సామాజిక ఆరోగ్య కేంద్రం లోని , లేబర్ రూములను, రోగుల ట్రీట్మెంట్ వార్డులను, గైనిక్ వార్డులను, ఓ.పి రిజిస్టర్ను పరిశీలించినారు. రోగుల వార్డును పర్యవేక్షించి, రోగులకు అందుతున్న వైద్య సేవలను గురించి, రోగుల యొక్క యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ సురేష్ సూచించారు.

## జాతీయ యువతేజం పురస్కారానికి ఎంపిక అయిన సునార్కని శ్యామ్




**-శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ డాక్టర్ ప్రతాప్ కు ధన్యవాదాలు తెలిపిన శ్యామ్..**
**ఏటూరునాగారం జనవరి 18 మనవార్త**
తెలుగు సంస్కృతి,తెలుగు వైభవం,సాహిత్యం కళల పరిరక్షణకు కృషి చేస్తూ,కవితలు,పాటలు,కథలు రాస్తూ యువ రచయితగా సాహితీ కుటుంబంలో పేరు సంపాదించుకున్న (ఉమ్మడి ఏటూరునాగారం)కన్నాయిగూడెం మండలంలోని బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన సునార్కని శ్యామ్ జాతీయ యువ తేజం ప్రతిభా పురస్కారానికి ఎంపిక చేసినట్లు శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కె. ప్రతాప్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ పట్టణంలోని శ్రీకౌత పూర్ణానంద విలాస్ కళావేదికలో శ్రీశ్రీ కళావేదిక నిర్వహించే జాతీయ యువ తేజం ప్రతిభా పురస్కార కార్యక్రమంలో సునార్కని శ్యామ్ కి అవార్డు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.ఎంపికైన సునార్కని శ్యామ్ ని జిల్లాలోని పలువురు కళాకారులు,కవులు,రచయితలు మరియు అతని స్థానిక గ్రామ యువకులు నాయకులు అభినందించారు.

## రైతులకు బోనస్, వరి ధాన్యం డబ్బులు అందించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని మాజీ మంత్రికి వినతి



**జనవరి18. మన వార్త ప్రతినిధి**
డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా రాష్ట్ర ప్రభుత్వం సన్నరకం వడ్లు పండించిన రైతన్నలకు ప్రోత్సాహకంగా రూ. 500 బోనస్ రైతుల ఖాతాలో జమ చేస్తామని ఇప్పటివరకు జమ చేయడం లేదని ఈ విషయమై ప్రస్తావించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆమె దృష్టికి తీసుకెళ్లినట్లు గంప వెంకటేష్ గుప్తా స్థానిక విలేకరులకు తెలిపారు. శనివారం ఆమెను కలిసిన సందర్భంగా ఇక్కడి రైతుల ఇబ్బందులను ఆమె దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అదే విధంగా వరి ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు బకాయిలను వెంటనే చెల్లించే విధంగా ప్రభుత్వంపై ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ తరపున ఒత్తిడి తేవాలని ఆమెను కలిసి మాట్లాడినట్లు వెంకటేష్ గుప్తా వివరించారు. ఆయన వెంట నాయకులు ఉపేందర్, శివ, రాకేష్ తదితరులు ఉన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు




**-యువత దేహదారుఢ్యం పైన దృష్టి పెట్టాలి..**
**-యువత ప్రతిరోజు ఏదో ఒక క్రీడను అలవాటు చేసుకోవాలి..**
**-గ్రామాలలో క్రీడలను ప్రోత్సహించాలి..**
**-మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి..**
**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 18 / మన వార్త తెలుగు దినపత్రిక జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో సంస్థాన్ నారాయణపూర్ ప్రీమియర్ లీగ్ 2025 (సీజన్ 4) క్రికెట్ క్రీడా పోటీల బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఫైనల్ మ్యాచ్ తిలకించి గెలిచిన క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా యువతకు ఫిట్నెస్ చాలా ముఖ్యమని దానికోసం ప్రతిరోజు వ్యాయామం చేయాలన్నారు. వ్యాయామం వల్ల లంగ్స్ కెపాసిటీ పెరుగుతుందని , క్రీడల వల్ల శారీరక దారిద్ర్యంతో పాటు మానసిక ఉల్లాసం పెరుగుతుందన్నారు. గ్రామాలలో క్రీడలను ప్రోత్సహించాలని దానికోసం కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యత మేము తీసుకుంటామని తెలిపారు.గెలిచిన పుట్టపాక క్రీడాకారులకు , రుణారపు గమనించిన పోలీస్ క్రీడాకారులకు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా బహుమతుల ప్రధానోత్సవం చేశారు.

# స్వర్ణగీరీశున్ని దర్శించుకున్న శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి



**-స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు..**
**-వైకుంఠ ఏకాదశి సందర్భంగా 9వ రోజు ప్రత్యేక పూజలు..**
**-జల నారాయణుడికి చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా ప్రత్యేక నక్షత్ర హారతి..**
**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 18 / మన వార్త తెలుగు దినపత్రిక జిల్లా ప్రతినిధి**
యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగే వైకుంఠ ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా శనివారం 9వ రోజు స్వామివారి ఉత్తర ద్వార దర్శనంలో ఆలయానికి శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి శ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారి ఆలయంలో జరిగే తిరువీధి ఉత్సవంలో పాల్గొన్న అనంతరం సహస్ర దీపా అలంకరణ సేవలో పాల్గొన్నారు. శనివారం 9వ రోజును పురస్కరించుకొని జల నారాయణ స్వామికి ప్రత్యేక నక్షత్ర హారతి కార్యక్రమంలో శ్రీ చిన్న జీయర్ స్వామి వారి చేతులమీదుగా నిర్వహించడం జరిగింది. అనంతరం భక్తులకు అనేక మంగళ శాసనములతో పాటుగా ప్రవచనాలను అందజేశారు. ముక్కోటి ఏకాదశి ఉత్సవాల్లో శ్రీ స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి వారిని మై హోమ్ రామేశ్వరరావు ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## క్రీడాకారులు తమ ప్రతిభతో జాతీయస్థాయికి ఎదగాలిలిక్రీడా స్పూర్తిని ప్రదర్శించాలి




**-కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు...**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 18( మన వార్త ప్రతినిధి )**
క్రీడాకారులను ప్రోత్సహిస్తే సత్ఫలితాలు.జాతీయ స్థాయికి ఎదిగి జిల్లాకు వన్నె తేవాలి.గెలుపు, ఓటమిని క్రీడాకారులు సమానంగా తీసుకొని క్రీడా స్పూర్తిని ప్రదర్శించాలని క్రీడాకారులకు సూచించారు. పాల్వంచ పట్టణ డిగ్రీ కళాశాల గ్రౌండ్లో నిర్వహించిన కోకో ,కబ్బాడి , ఆటలలో గెలుపు పొందిన విజేతలకు ముఖ్య అతిథిగా హాజరైన కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు జట్లకు బహుమతులు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భద్రాద్రి జిల్లాలో క్రీడాకారులకు కొదువలేదని, వారికి కావాల్సిన సదుపాయాలు, సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నారు కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ పద్మ మాట్లాడుతూ కాలేజీకి ప్రహరీ గోడ ఇతర సమస్యలు ఎమ్మెల్యేగా దృష్టికి తీసుకువచ్చారు . జిల్లా స్థాయిలో రాణించిన క్రీడాకారులు రాష్ట్ర, జీతీయ స్థాయిలోనూ ప్రతిభ కనబర్చి జిల్లాకు వన్నె తేవాలని కోరారు. లిఈ కార్యక్రమంలో పాల్వంచ తాసిల్దార్ వివేక్ లెక్చరర్స్ సిపిఐ జిల్లా కార్యదర్శి యస్ కె సాబీర్ పాషా ,రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం సిపిఐ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబు సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, సిపిఐ నాయకులు మన్నెం వెంకటేశ్వరరావు, విజయ్, ముత్యాల కిరణ్ కుమార్, వై ఎస్ . గిరి, యాకయ్య, ఆదినారాయణ , రామ్ చందర్, తదితరులు పాల్గొన్నారు.

## రాయగిరి రైల్వే బ్రిడ్జి కింద గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**-మృతదేహన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మార్చరికి తరలింపు...**
**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 18 / మన వార్త తెలుగు దినపత్రిక జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక రాయగిరి రైల్వే బ్రిడ్జి కింద గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యమైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం భువనగిరి మున్సిపాలిటీ రాయగిరి రైల్వే బ్రిడ్జి కింద గుర్తు తెలియని వ్యక్తి శవం కుళ్ళిపోయిన స్థితిలో గుర్తించారు. ఇట్టి విషయాన్ని స్థానికులు పట్టణ పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించడంతో సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మార్చరీకి తరలించారు. కాగా మృతుడిది హత్య..? ఆత్మహత్య..? అనే కోణంలో దర్యాప్తు నిర్వహిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.